ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 18.01.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. తెలంగాణ పురోభివృద్ధి లక్ష్య సాధనలో తమ వంతు సహకారం అందించాలని సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.
2. రేషన్ కార్డుల పంపిణీ ..నిరంతర ప్రక్రియ అని పౌర సరఫరాల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.
3. కొత్త రేషన్ కార్డులకు 6 లక్షలకు పైగా అర్హులైన నిరుపేద కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది.
4. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది.

----------------------

**CM**

తెలంగాణ పురోభివృద్ధి లక్ష్య సాధనలో భాగంగా వివిధ రంగాల్లో సహకారం అందించాలని సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. సింగపూర్ లో రెండో రోజు పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఆ దేశ వాణిజ్య, పర్యావరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ తో సమావేశం అయింది. తెలంగాణలో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వం భాగస్వామ్యంపై ఈ సందర్భంగా వారు చర్చలు జరిపారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను రేవంత్ రెడ్డి బృందం వారికి వివరించారు. ప్రధానంగా నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను ముఖ్యమంత్రి బృందం సింగపూర్ వాణిజ్య మంత్రికి వివరించారు. కాగా...... తెలంగాణ ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ సానుకూలంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలనే తెలంగాణ ఆహ్వానాన్ని పరిశీలిస్తామని గ్రేస్ ఫు హైయిన్ హామీ ఇచ్చారు. ఇదిలా వుండగా ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సింగపూర్‌లో సెమీకండక్టర్ పరిశ్రమ అసోసియేషన్ తో ప్రత్యేక చర్చ నిర్వహించారు. రాష్ట్రంలో సెమీకండక్టర్ పరిశ్రమ స్థాపనకు అందుబాటులో ఉన్న అనుకూలమైన పరిస్థితులను మంత్రి శ్రీధర్ బాబు వారికి వివరించారు. తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానానికి ఆ అసోసియేషన్ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు.

**PN**

----------------------------

**MOU**

మరోవైపు రాష్ట్రంలో 3 వేల 500 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టేందుకు సింగపూర్ లోని ఎస్టీటీ ప్రపంచ గ్లోబల్ సెంటర్లు తెలంగాణ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఇందులో భాగంగా హైదరాబాద్ లో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఆధారిత రెడీ డెటా సెంటర్లను ఏర్పాటు చేయనుంది. ఏఐ, డేటా సెంటర్లలోని ప్రత్యేకమైన లీగ్ లో హైదరాబాద్ చేరుతుంది.

**PN**

----------------------

**ఉత్తమ్ కుమార్   రెడ్డి**

రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని, రాష్ట్రంలో అర్హులైన వారందరికి రేషన్ కార్డులు అందేంత  వరకు వాటి పేర్ల నమోదు, పంపిణీ ప్రక్రియ కొనసాగుతుందని పౌర సరఫరా, నీరుపారుదల  శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుత విడత జాబితాలో పేర్లు లేని వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కార్డులు రాని పక్షంలో గ్రామ సభలలో మళ్ళీ దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన ఈ రోజు ఒక ప్రకటనలో సూచించారు.కులగణన, సామాజిక ఆర్థిక సర్వే, పాత రేషన్ కార్డుల ఆధారంగా  పేర్లు నమోదు చేశామని, అర్హులు అందరికి రేషన్ కార్డులు  అందజేయలన్నదే ప్రభుత్వ లక్ష్యమని  ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

**PN**

---------------------------

**నియామక పత్రాలు-భట్టి**

రాష్ట్ర విద్యుత్ సంస్థ ఉత్తర విద్యుత్ పంపిణీ సంస్థ –ఎన్ డీసీఎల్-లో రెండు కేటగిరీ ఉద్యోగాలకు ఎంపికైన వారికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈరోజు నియామక పత్రాలు అందచేశారు. జూనియర్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగాలకు 92 మంది ఎంపికకగా, సచివాలయం ప్రాంగణంలో ఏర్పాటైన కార్యక్రమంలో 20 మందికి ఉప ముఖ్యమంత్రి నియామక పత్రాలు అందచేశారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్, ఎన్ పీ డీ సీ ఎల్- సిఎం.డి వరుణ్ రెడ్డి, ట్రాన్స్కో సిఎం.డి కృష్ణ భాస్కర్, కనీస వేతన సలహా మండలి చైర్మన్ జనక్ ప్రసాద్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు.

**PN**

---------------------

**మంత్రి కొండా సురేఖ**

రాష్ట్ర ప్రభుత్వం ఆడపిల్లల విద్యకు ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ విద్యా సంస్థలలో అన్ని సౌకర్యాలను కల్పిస్తోందని రాష్ట్ర అటవీ పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈ రోజు సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో 1 కోటి 54 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన మోడల్ స్కూల్ బాలికల హాస్టల్ ను దుబ్బాక శాసన సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు బాలికలను అన్ని రంగాలలో

ప్రోత్సహించాలని, విద్యార్థినిలు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదివి ఉన్నతంగా ఎదగాలని సూచించారు.

**సిద్దిపేట/పీటీసీ**

---------------------------

**మెదక్ జిల్లా**

ప్రజల కోసం ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని రాష్ట్ర అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. మెదక్ జిల్లా దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండలం  వడియారం గ్రామంలో నిర్వహించిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తూప్రాన్ తో కలిసి కళ్యాణ్ లక్ష్మి,  షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.

**మెదక్ పిటిసి**

-----------------------

**KISHAN REDDY**

రాష్ట్రంలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేయనుందని,  హైదరాబాద్ లో బీజేపీ పార్టీ కార్యాలయంలో ఈ రోజు విలేకరుల సమావేశంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు.  బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు తమ మాట నిలుపుకోలేదని పంచాయతీల నిధులను రెండు పార్టీలు దారి

మళ్లించాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం సకాలంలో నిధులను మంజూరు చేస్తుందని, టెక్స్ టైల్ పార్క్, ఆర్ఆర్ఆర్ రెండవ దశ మెట్రో దశ వంటి ప్రాజెక్టులకు రాష్ట్ర మంత్రి వర్గం ఆమోదం తెలిపిన తర్వాత కేంద్రం అభివృద్ధి కార్యక్రమాలకు మద్దతునిస్తుందని ఆయన పేర్కొన్నారు.

**MSL**

---------------------------

**RATION CARDS**

కొత్త రేషన్ కార్డులకు 6 లక్షలకు పైగా అర్హులైన నిరుపేద కుటుంబాలను గుర్తించి, ఆ జాబితాను రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల ప్రతినిధులకు పంపించింది. ఎల్లుండి నుంచి ఈ నెల 24వ తేదీ వరకు గ్రామ సభలలో, బస్తీ సభలలో అభ్యంతరాలను స్వీకరింకరించనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. అనతంరం జిల్లా కలెక్టర్లు అందించిన సమాచారం మేరకు తుది జాబితాను నిర్ధారిస్తారు. ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరోగ్య శ్రీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్లు, విద్యార్థులు ఫీజు రీఎంబర్స్ మెంట్ పొందడంలో ఈ రేషన్ కార్డులు ఉపయోగపడతాయి. గత సంవత్సరం నవంబర్ లో ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా రేషన్ కార్డులు ఇతర పథకాలకు అర్హులకు కల్పిస్తుంది. ప్రాథమిక జాబితా ఆధారంగా హైదరాబాద్ లో అత్యధికంగా 83 వేల 285 అర్హులైన కుటుంబాలు ఉండగా, వనపర్తి జిల్లాలో అత్యల్పంగా 6 వేల 647 కుటంబాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ నెల 26వ తేదీన ప్రభుత్వం ప్రారంభించనున్న నాలుగు పథకాలలో కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ ఉన్నాయి.

**DESK**

---------------------------

**MAN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే 'మన్ కీ బాత్' కార్యక్రమం రేపు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 118వ సంచిక. కాగా, ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్, AIR న్యూస్ వెబ్‌సైట్, ఐ అండ్ బి మంత్రిత్వశాఖ YouTube ఛానెల్‌లలో కూడాప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే ప్రాంతీయ భాషల్లో ఈకార్యక్రమం అనువాదం ప్రసారం అవుతుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ఆకాశవాణి కేంద్రాలు తెలుగు అనువాదాన్ని రేపు రాత్రి 8 గంటలకు పున: ప్రసారం చేస్తాయి.

**NSD**

-------------------------

**O S O P**

రైల్వే మంత్రిత్వ శాఖ ప్రారంభించిన వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్ (OSOP) కార్యక్రమంలో భాగంగా, దక్షిణ మధ్య రైల్వే కొత్తగా ప్రారంభించిన చర్లపల్లి టెర్మినల్ స్టేషన్ లో ఒక (OSOP) స్టాల్, ట్రాలీ స్టాండ్ ను ట్రాన్స్ జెండర్ కమ్యూనిటీ సభ్యులకు కేటాయించింది. ఈ స్టాల్ లో ట్రాన్స్ జెండర్లు చేతితో తయారు చేసిన తిను బండారాలు, జూట్ బ్యాగులు, సబ్బుల వంటి వస్తువులను అమ్మకానికి ఉంచుతారు. ఈ కార్యక్రమం స్థానిక వస్తువుల అమ్మకానికి మార్కెట్ ను కల్పిస్తూ, సమాజంలోని అణగారిన వర్గాలకు అదనపు ఆదాయ అవకాశాలను అందించాలని

లక్ష్యంగా పెట్టుకుంది. కాగా దక్షిణ మధ్య రైల్వే జోన్ వ్యాప్తంగా 205 రైల్వే స్టేషన్లలో ఈ స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.

**PN**

---------------------------

**పెద్దపల్లి జిల్లా**

గ్రామ సభల ఆమోదంతోనే ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు కార్యక్రమాలకు తుది అర్హుల జాబితాను ఎంపిక చేయడం జరుగుతుందని కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. రైతు భరోసా, రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, వంటి పథకాల అర్హుల జాబితా వివరాలను ప్రదర్శించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాలకుర్తి మండలంలో జరుగుతున్న రేషన్ కార్డ్, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సర్వే పనులను కలెక్టర్ పరిశీలించారు.

**పెద్దపల్లి పీటీసీ**

-----------------------

**నిర్మల్ జిల్లా**

నిర్మల్ జిల్లాలో సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. కుంటాల మండలం లింబా (కే) గ్రామంలో సర్వే బృందాలు క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేసిన అనంతరం వివిధ సంక్షేమ కార్యక్రమాల

అమలుకు అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు.

**పిటిసి నిర్మల్**

------------------

**REGIONAL NEWS EVENING BULLETIN DATED 18th JANUARY 2025**
**ALL INDIA RADIO : HYDERABAD**
**SDP:BSR** **PAGE NO. 01.**

**MANN KI BAAT**:

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the 'Mann Ki Baat' programme on Akashvani tomorrow. It will be the 118th episode of the monthly radio programme. The programme will be broadcast on the entire network of Akashvani and Doordarshan, AIR News website and newsonair mobile app. It will also be live streamed on the YouTube channels of the AIR News, DD News, PMO and Information and Broadcasting Ministry. The Telugu version of Mann Ki Baat will be rebroadcast in two Telugu States across all stations at 8 PM. 07

NSD

**C M** :

Chief Minister Revanth Reddy urged Singapore to partner with his State in various sectors to realise the goals of 'Telangana Rising'. The Chief Minister, who is leading a delegation on a visit to Singapore, today met Sustainability and Environment Minister, and in-charge Trade Minister, Grace Fu Hai Yien. The two sides held wide-ranging discussions for partnership in several

areas, according to Chief Minister's Office. The delegation, including IT Minister Sridhar Babu and officials showcased the unmatched investment opportunities in Telangana in several areas, including urban planning and infrastructure, water management, skills development, sports, semi-conductors, manufacturing, environment and sustainability sciences and technology. Minister Yien, assured Chief Minister that Singapore would consider his invitation to partner with Telangana in making the goals of Telangana Rising a reality and success. Meanwhile, Minister Sridhar Babu had an interaction with the Singapore Semiconductor Industry Association (SSIA). The IT Minister showcased opportunities for global investors, and invited Singapore industry to invest in the State. The Association responded positively.

14 PN

**R G KAR VERDICT**:

In West Bengal, a local court in Kolkata today pronounced accused Sanjay Roy guilty of rape-murder of a trainee doctor at the state-run RG Kar Medical College and Hospital. The Additional District and Sessions Court in Sealdah convicted Sanjay Roy, former civil volunteer at the hospital, under sections of the Bharatiya Nyaya Sanhita that deal with rape, murder, and causing death. The court will pronounce Roy's sentence day after tomorrow. The case pertains to a trainee doctor who was found dead in seminar hall of RG Kar Medical College and Hospital in Kolkata on August 9, last year. The case was probed by the CBI following a High Court order. 08 T:29 NSD

**RATION CARDS**:

The Telangana government has identified over six lakh underprivileged families in the State eligible for new ration cards, a list of which has been sent to all district representatives in the State. The State will hold grama sabha and basti sabha inviting objections from day after tomorrow till 24th of this month. Later, a final list will be confirmed based on information provided by district collectors. The issuing of these ration cards in Telangana will help in pushing other schemes promised by the Congress government including Aarogyasri, free electricity up to 200 units, 500 rupees gas cylinders and fee reimbursement for students. The eligibility for the cards and other schemes will be based on the Comprehensive Family Survey conducted by the government of Telangana in November last year. According to the preliminary list, Hyderabad has the highest number of eligible families, with 83,285 families, while Wanaparthi district has the lowest number with 6,647 families.Issuing new ration cards and sanctioning of Indiramma houses are among four schemes to be launched by the government on January 26.

13

DESK

**N T R** :

On the death anniversary of late Chief Minister Nandamuri Taraka Rama Rao (NTR), family members, fans, and political leaders gathered and paid rich tributes to the leader at NTR Ghat in Hyderabad today. Among those present were his widow Lakshmi Parvathi, sons Nandamuri Balakrishna and Rama Krishna, Grandson Junior NTR, Kalyan Ram, as well supporters of Telugu Desam Party. Andhra Pradesh Minister Nara Lokesh also paid tributes to Rama Rao.

06 PN

**O N O P** :

As part of the 'One Station One Product' (OSOP) initiative launched by the Ministry of Railways, South Central Railways has allotted an OSOP stall and trolley stand to members of transgender community at newly inaugurated Cherlapally Terminal Station. The stall offers a range of products handmade by them, such as snacks, jute bags, and soaps. The novel initiative of OSOP aims to

promote local/indigenous products by providing a market and creating additional income opportunities for marginalised sections of society. About 223 'One Station One Product' stalls are being operated at 205 railway stations across SCR zone,

08 56 PN



**P M:**

Prime Minister Narendra Modi today said that the government has furthered rural empowerment by leveraging the power of technology and good governance. Modi delivered this remark after sharing a MyGov India social media post highlighting how Rural Land Digitisation is reshaping the future of agriculture in India. The post discussed that the transformative step has brought transparency, accessibility and empowerment to rural communities by helping to reduce land disputes and improve land management. It added that this has made it easier for rural citizens to claim ownership and rights, shaping the future of farming.

08 NSD

**M O U :**

STT Global Data Centres signs MoU with Telangana government to invest 3,500 crore rupees. The STT will set up Artificial Intelligence (AI)-centric and ready Data Centres in Hyderabad. The Hyderabad will join the unique league in AI and Data centres. The upcoming State of the art AI ready data centre campus will feature cutting-edge technologies with targeted capacity of up to 100 MW, along with ample scalability for future growth. The State-of-the-Art data centre campus in Meerkhanpet, Mucherla region of Hyderabad. Chief Minister welcomed the investment by STT Global Centre. The MoU was signed in the presence of IT Minister Sridhar Babu, Special Chief Secretary Jayesh Ranjan.

08 72 PN

**KISHAN REDDY**:

BJP will contest all seats in the ensuing local body elections in the State. Party President Kishan Reddy informed media in Hyderabad that the party will go alone. He said BRS and Congress parties have not kept their words and alleged both the parties diverted funds of Panchayats. He said Centre is providing funds on time for the State Government. He said Union Government will support development activities, only after State cabinet approves projects like Textile park, RRR and Second Phase Metro. MSL

**VETERANS DAY:** The maiden Veterans' Day Parade was organised by Eastern Naval Command on the occasion of 9th Armed Forces Veterans Day at RK Beach, Visakhapatnam, today. The parade was flagged off by Vice Admiral Rajesh Pendharkar, Flag Officer Commanding-in-Chief, Eastern Naval Command (ENC). The event drew widespread participation from Flag officers, personnel from ENC, senior civil dignitaries, all three wings of the National Cadet Corps (NCC), reflecting the spirit of collective gratitude. 06 T &U:84 NSD

**REGIONAL NEWS EVENING BULLETIN DATED 18th JANUARY 2025**

**ALL INDIA RADIO : HYDERABAD**

**SDP:BSR PAGE NO. 04.**

## HEAD LINE S

01. Chief Minister Revanth Reddy urged Singapore to partner with his State in various sectors to realise the goals of 'Telangana Rising'.

02. Deputy Chief Minister Bhatti Vikramarka handover appointment letters to 92 candidates selected for Junior Assistant and Computer operators posts in Electricity department.

03. The Telangana government has identified over six lakh underprivileged families in the State eligible for new ration cards, a list of which has been sent to all district representatives in the State.

04. Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the 'Mann Ki Baat' programme on Akashvani tomorrow.

**<u>O R D E R</u>**

C M → M O U → APPOINTMENT LETERS →

P M → R G KAR → /////BREAK//// →

KISHAN REDDY → RATION CARDS → MANN KI BAAT →

O N O P → N T R → VETERANS DAY →

AND OTHER ITEMS ( IF ANY) →